

బుద్వేల్‌లో నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు, నాయకులు



నివాళులు అర్పిస్తున్న శాసన మండలి మాజీ చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్



జయంతి వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ బి. నాగేంద్ర బాబు, ఎస్ ఐ రవి కిరణ్ లకు స్వాగతం పలుకుతున్న కోరని ప్రసాద్, కోరని వర ప్రసాద్ లు



నివాళులు అర్పిస్తున్న అత్తాపూర్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీశంకర్

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

## జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు



చిత్ర పటానికి నమస్కరిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకట రమణ



బాబుల్ రెడ్డి నగర్‌లో నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో... ఎర్వ కుమార స్వామీ



నివాళులు అర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిది మ్యాడం రామేశ్వర్ రావు



నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



బుద్వేల్ లో కోరని బాల్ రాజ్, కోరని శ్యామ్ లు



ఉప్పర్‌పల్లిలో నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్

బుద్వేల్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం) : అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. అదే సమయంలో దళిత ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించడంలో ఆయన చూపిన చొరవ ఎంతో అభినందనీయమని గుర్తు చేసుకున్నారు.

### బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు కోరని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కోరని వరప్రసాద్, కోశాధికారి చందు ల ఆధ్వర్యంలో బుద్వేల్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామి గౌడ్ , వివిధ పార్టీల నాయకులు సామ భూపాల్ రెడ్డి , ఎం. రామేశ్వరరావు, ఎ. భీమార్జున్ రెడ్డి, వై శ్రీధర్, వనం నరసింహ మాదిగ, కె. శంకర్ రావు మాదిగ , పోతరాజు యాదయ్య , కోదని బాల్ రాజ్, కోరని సదానంద్, అత్తాపూర్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్, రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ బి నాగేంద్రబాబు , ఎస్ ఐ రవి కిరణ్, తో పాటు పెద్ద ఎత్తున దళిత నాయకులు , వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, ఎం. బాలసుబ్రమణ్యం , కోరని మహేష్ , యూ. శ్రీకాంత్, పోతురాజు రామకృష్ణ తదితరులు సైతం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి రాజ్ కుమార్, ఎం శేఖర్ బాబు, అప్ప రెడ్డిగూడెం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి, మరొకరికి గాయాలు



బుద్వేల్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ రహదారిలో జరిగింది. షాద్ నగర్ ప్రాంతానికి చెందిన సురేందర్ కుమారుడు కట్ట సాయికిరణ్ (23 ) తన బైక్ పై స్నేహితుడు వెంకటేశ్వర్లను కూర్చోబెట్టుకొని నగరం నుంచి షాద్ నగర్ వైపు వెళ్తున్నాడు. బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ముందుగా వెళుతున్న కారును వెనకాల నుంచి వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సాయికిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనకాల కూర్చున్న వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలకు గురయ్యారు. కేసును నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ ఎస్సై రవి కిరణ్ దర్యాప్తు చేస్తున్నారు.



# ఉప్పర్ పల్లి రామాలయంలో ఈ నెల 9న గరికపాటి ప్రవచనాలు

### భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



రాజేంద్రనగర్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి లో గల రామాలయంలో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రవచనాలు ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు మురళి, మహేష్ లు తెలిపారు. ఆలయంలో ఉగాది పండుగ పురస్కరించుకొని చైతన్య విలాస్ కాలనీలో గరికపాటి కాల మహిమ అనే అంశంపై భక్తులకు సందేశం ఇవ్వనున్నారని వారు పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మా ణం లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గరికపాటి సందేశాలను అలరించాలని కోరారు.

# బడిలో మద్యం సీసాలు!



గట్టు,ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం)ప్రభుత్వ పాఠశాలలు మందు బాబులకు నిలయంగా మారాయి. రాత్రి వేళలో మందుబాబులు యథేచ్ఛగా మద్యం సేవిస్తున్నారు. గట్టు మండలం చామాన్ ఖాన్ దొడ్డి ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మందుబాబులు మద్యం సేవిస్తూ అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడుతున్నారు. మందుబాబుల ఆగడాలకు అడ్డూ లేకుండా పోతోంది. మందుబాబులు మందుతాగి ఖాళీ సీసాలు, ఆహార పదార్థాల వ్యర్థాలు పడేసి వెళ్తున్నారు. రాత్రి అయితే చాలు ఆ ప్రాంతంలో రోడ్లమీదే బహిరంగంగా మద్యం తాగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకుని మందు బాబుల ఆగడాలను అరికట్టాలని స్థానికులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.



# పాపిరెడ్డి నగర్ ముఖద్వారానికి భూమి పూజ

### బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి ప్రధాన ముఖ ద్వారానికి శుక్రవారం భూమి పూజ చేశారు. పార్టీలకు అతీతంగా బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వీరాంజనేయ శివాలయం ప్రధాన అర్చకులు పరాంకుశం వెంకటాచార్యులు బస్తీ వాసులతో ప్రత్యేక పూజలు చేయించి కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చింతల్ లోని ఆర్ ఎన్ సి ఆసుపత్రి నిర్వాహకులు కమాన్ నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేయడంతో పాటుగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తివాసుల తరఫున ఆసుపత్రి యాజమాన్యానికి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్తి మహిళలు ఆసుపత్రి నిర్వాహకుల ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ బస్తి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడంతోపాటుగా భావితరాలకు ఉపయోగపడేలా బస్తీ రూపురేఖలను మార్చి సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బస్తి అభివృద్ధి లో తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, బస్తి వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదర్శమైన బస్తీ కోసం ప్రతినిత్యం ప్రజల అందుబాటులో ఉంటానని చంద్రారెడ్డి తెలిపారు . కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, బస్తీ నేతలు చర్ల రామకృష్ణారెడ్డి, అనంత రాములు, ధర్మారావు, కిరణ్, శోభారాణి, శ్రీలత, సులోచన, కనకా రెడ్డి, విజయ్, రాజేష్, వనం ఆంజనేయులు, యాదగిరి మేస్త్రి, ముత్యం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, సత్యనారాయణ గౌడ్, సతీష్ , శ్రీనివాస్, బాల్ రెడ్డి, నాయుడు, మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి ,ఆరెన్సి హెచ్ ఆర్ శ్రీనివాస్ , వినయ్, కృష్ణ, ప్రసన్న, దివ్య, నవీన తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగజీవన్ రామ్ ఆశయలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) బాలానగర్ చౌరస్తా లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయసాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాము, ట్రెజరర్ కుమార్, జనరల్ సెక్రటరీ రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో మహమ్మద్ గౌస్. చిత్రంలో మహమ్మద్ మూర్తుజా అలీ

# సులేమాన్ నగర్‌లో మహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

బుద్వేల్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం) : సులేమాన్ నగర్ డివిజన్ లో శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ఉపవాసం ఉన్న వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. రంజాన్ మాసం పవిత్ర మాసమని, ఈ మాసంలో ఉపవాసాలు ఉండే వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో పుణ్యం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ ముర్తుజా ఆలీ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్

# ఎండీఎంఎ డ్రగ్ కలిగి ఉన్న విప్రో మాజీ ఉద్యోగి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న 15 గ్రాముల ఎం డి ఎం ఏ డ్రగ్, సెల్ ఫోన్

బుద్వేల్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం): ఎస్ఓటి మాదాపూర్ టీమ్ విద్యావంతుడైన ఓ యువకుడిని పట్టుకుని రూ1.8 లక్షల విలువగల ఎం డి ఎం ఏ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. విశ్వసనీయ సమాచారంపై ఎస్ ఓ టి మాదాపూర్ టీమ్ రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్‌సిటీ పి అండ్ టి కాలనీ లో పొదిల జై చంద్ అనే డ్రగ్ పెడ్లర్‌ను పట్టుకున్నారు. అతని వద్ద నుండి రు. 1.8 లక్షల విలువ గల 15 గ్రాముల ఎం డి ఎం ఏ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో తెలిసిన విషయాలు. : గుంటూరు జిల్లా అమరావతి కి చెందిన పొదిళ్ల జై చంద్ (26) గుటూరు జిల్లా లోని ఒక మోతుబరి రైతు కుటుంబానికి చెందిన యువకుడు. గుంటూరులోని జేకేసీసీలో బీసీఏ కంప్యూటర్స్ చదివాడు. హైదరాబాద్ లోని ఎస్ఆర్ నగర్‌లో వెంకటేశ్వర బాలుర హాస్టల్‌ను నిర్వహించాడు. 2021లో ఓలా డ్రైవర్‌గా కూడా పనిచేశాడు. అమీన్‌పూర్‌లో ఇసుక సరఫరా వ్యాపారం చేశాడు. 2022లో అతను విప్రోలో సంవత్సరానికి రూ. 1.8 లక్షల ప్యాకేజీతో నాన్ ఐటి జాబ్‌గా చేరాడు. 2023లో విలాసవంతమైన జీవితం గడపడానికి వస్తున్న ఆదాయం సరిపోదని భావించి ఉద్యోగం మానేశాడు. తక్కువ కాలం లో ఎక్కువ డబ్బు సంపాదించడానికి డ్రగ్స్ వ్యాపారం ప్రారంభించాడు. తన స్నేహితుడు వివేక్ ద్వారా బెంగళూరు కు చెందిన సోహన్ అలియాస్ శ్రీధర్ తో పరిచయం ఏర్పడింది. మార్చి 26 న బెంగుళూర్ వెళ్లి సోహన్ అలియాస్ శ్రీధర్ నుండి 20 గ్రాముల ఎం డి ఎం ఏ డ్రగ్ ను సేకరించి, హైదరాబాద్‌కు వచ్చాడు. 5 గ్రాములు జై చంద్ సేవించాడు. మిగిలిన 15 గ్రాముల డ్రగ్ ను అవసరమైన వారికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం సన్ సిటీ లో జై చంద్ ను అరెస్ట్ చేశారు. అతని నుంచి 15 గ్రాముల డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నారు. ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ఆ ఊరికి ఆపదొచ్చింది..!

**పదిరోజుల్లో ఇల్లు విడిచి పోవాలంటు నోటీసులు జారీ.**
**తాత, ముత్తాతల నుండి ఇదే ఊరిలో ఉన్నాం.**
**ఖాళీ చేసే ప్రసక్తే లేదంటున్న గ్రామస్తులు.**
**ఈ ఊరు మాది.. ఖాళీ చేయాలి: కోర్టును ఆశ్రయించిన పట్టదారులు**
**గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ హుకుం....**
**రాజకీయ నేతలు, పోలీసుల ద్వారా ఒత్తిడి.**
**మూడు తరాల నుంచీ ఇక్కడే ఉంటున్నాం..**
**ఊరొదిలి పొమ్మంటే ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు?**

గద్వాల,ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) ఆ గ్రామంలో బ్రహ్మంగారి గుడి, కనకదాసు గుడి, దర్గా, మసీదు, పీర్లగుడి, ఆంజనేయస్వామి, శివాలయాలతో పాటు గ్రామ దేవతలైన మారెమ్మ, సుంకులమ్మ, బొడ్రాయి, సావిడి వంటి నిర్మాణాలు ఏళ్ల క్రితమే ఉన్నాయి. అదేవిధంగా గ్రామంలో అంతర్గత రహదారులు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం, వాటర్ ట్యాంకులు వంటివి కూడా ప్రభుత్వం ఎప్పుడో ఏర్పాటు చేశారు. ఏ సమస్య లేకుండా పచ్చని పంటలతో జీవిస్తున్న ఆ ఊరి ప్రజలకు ఇప్పుడు ఆపదొచ్చింది. ఏళ్ళుగా ఇక్కడే ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న ఆ ఊరిని ఉన్నఫలంగా ఖాళీ చేయాలంటూ కోర్టునుంచి నోటీసులు అందడంతో ఆ ఊరి ప్రజలు మూడుతరాల నుంచి ఇక్కడే నివసిస్తున్న మేము చావైన బ్రతుకైన ఇక్కడే, ఊరు విడిచి వెళ్లమమని కరాఖండిగా తేల్చి చెప్పారు. ఇంతకు ఆ ఊరు ఎవరిది? ఎందుకు ఖాళీ చేయమంటున్నారు అనేది ఇప్పుడు రాష్ట్రంలో సంచలన టాఫిక్ మారింది.


చమాన్ ఖాన్ దొడ్డి గ్రామ నేపథ్యం...




జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చమాన్ ఖాన్ దొడ్డి గ్రామం. మొదట్లో మల్లంపల్లి గ్రామపంచాయతీకి అనుబంధంగా ఉండేది. శాసనసభ, లోక్ సభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ గ్రామంలోని ఓటర్లు మల్లంపల్లికి వెళ్లి ఓటు వేసేవారు. ఐదేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పుడు చమన్‌ఖాన్‌దొడ్డి కూడా నూతన గ్రామ పంచాయతీగా ఆవిర్భవించింది. ఎన్నో ఏళ్లుగా గ్రామకంఠం పరిధిలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 250 కుటుంబాలు.. 1,000 మందికి పైగ జనాభా ఉన్న ఆ ఉరిలో బోయ, కుర్వ, ముస్లిం, గౌడ్ తదితర సామాజిక వర్గాల వారు నివసిస్తున్నారు. వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నారు. తాత ముతాల నుంచి ఇక్కడే నివసిస్తున్న ఆ ఊరి ప్రజలకు కోర్టు రూపంలో పిడుగులాంటి నోటీసులు అందాయి. కర్ణాటకకు వలసవెళ్లిన వారు ఈ గ్రామానికి సంబంధించిన భూమి మొత్తం తమదేనంటూ.. ఈ ప్రాంత పూర్వీకుల వారసులుగా చెప్పుకుంటున్న ముగ్గురు వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. వీరికి ఎక్స్‌పార్టీ డిక్రీ ఆర్డర్ వచ్చింది. దీంతో వారు కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఊరు ఖాళీ చేయమంటూ గ్రామస్తులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కొందరు వ్యక్తులు గ్రామం మొత్తాన్ని ఖాళీ చేయించి, 200 కుటుంబాల్ని నిరాశ్రయుల్ని చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. వీరికి రాజకీయ నాయకులు, పోలీ సులు తోడుకావడంతో పల్లెవాసులు ఎప్పుడు ఇల్లు వదిలి పోవాల్సి వస్తుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూముల్లో ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు రికార్డులు ఉండగా.. ఇప్పుడు ఎవరో వచ్చి ఈ భూమి తమదే అని ఎలా అంటారని, ఎలా ఖాళీ చేయమంటున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఊరు వదిలే ప్రసక్తే లేదు....!**

మా తాత ముత్తాతల నుండి ఇదే గ్రామంలో ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్నాము. సుమారు 80 ఏళ్లుగా ఇక్కడే నివసిస్తున్నా ఆ ఊరి గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం ఇంటి పన్ను, కరెంటు బిల్లు, త్రాగు నీటి బిల్లులు చెల్లిస్తున్నారు. ఊహ తెలిసినప్పటి నుండి ఇక్కడే నివసిస్తున్న మా ఊరిని ఖాళీ చేయాలంటూ కోర్టు ద్వారా నోటీసులు అందడంతో మా ఇండ్లను వదిలి వెళ్ళలేమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకకు రాష్ట్రం గంగవతికి చెందిన ముగ్గురు వ్యక్తులు మా భూమిలోఇండ్లు కట్టుకొని ఉన్నారని ఊరిని ఖాళీ చేయాలంటు నోటీసులు అందయాని గ్రామస్తులు తెలిపారు. సుమారు80 సంవత్సరాల నుంచి లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని, ఇన్నాళ్లు ఇక్కడ భూమి ఉంది అనుకుంటే గతంలో కోర్టును ఆశ్రయించాలి కాని ఇప్పుడు ఎందుకు ఆశ్రయించారో గ్రామస్తులు నిలదీశారు. సర్వేనంబర్ 129లో తొమ్మిది ఎకరాలు గ్రామ కంఠ రికార్డులో ఉందని గ్రామస్తులు తెలిపారు. సుమారు 131 మందికి మందికి కోర్టు నోటీసులు అందాయని గ్రామ ప్రజల సమన్వయంతో న్యాయవాదిని నియమించుకుని న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి , డాక్టర్ బీఆర్ అంబెద్కర్, జ్యోతి రావు పూలే విగ్రహాలకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయో ధుడి గా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడని, ఆయన సేవలు దేశం కోసం పోడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని, ఆత్మ విశ్వాసమే ఆయుధంగా దళితుల అభ్యున్నతి కోసం మరియు అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు, అఖండహౌభారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడినహౌస్వతంత్ర సమర యోధులని కొనియాడారు. ఈ తరం ప్రజలకు ఆదర్శ ప్రాయయమని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, జిల్లా గణేష్,నాయి నేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, బాబూ రావు, లింగయ్య, గిరి బాబు, ఆంజనేయులు, కృష్ణ, కిరణ్, శ్రీనివాస్, బాబు, నర్సింహ, రవి, సోమయ్య, హరి, విద్యాసాగర్, పింటు, వెంకన్న, నాగేష్, బద్రి, సంతోష్, వినయ్, కుమార్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ కాంగ్రెస్ తలపెట్టిన సభను జయప్రదం చేయండి



గద్వాల,ఏప్రిల్5(ప్రభాత ఉదయం)ఈ నెల 6న హైదరాబాద్ తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జెడ్పీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న తుక్కుగూడ సభకు రాహుల్‌గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరు కానున్నారని పేర్కొన్నారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టోను రాహుల్‌గాంధీ విడుదల చేయనున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ఐదు గ్యారెంటీలను సభలో ప్రకటించనున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కూలీలు, కార్మికులకు సంబంధించి ఐదు గ్యారెంటీలకు ఒక్కో గ్యారెంటీలో తిరిగి ఐదు గ్యారెంటీలను మొత్తం 25 గ్యారెంటీలను ప్రకటించనున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏఐసీసీ ఐదు గ్యారంటీలతో పాటు రాష్ట్రంలో అమలులో ఉన్న ఆరు గ్యారెంటీలను కలుపుకుని మొత్తం 11 గ్యారెంటీలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవీర రెడ్డి,గడ్డం చెన్నకేశవ రెడ్డి, మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు, కౌన్సిలర్లు నరహరి గౌడ్, టి.శ్రీనివాసులు, తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,బజమ్మిచేడు సురేష్,మాల మహానాడు శ్రీనివాసులు,టిఎన్ఆర్ జగదీష్, కొత్త గణేష్, నంబర్ నర్సింహులు, రాంచందర్,గడ్డం శ్రీను, షాష,గుడ్డెందొడ్డి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటగిరి స్వామి కళ్యాణం

కొత్తకోట, ఏప్రిల్5(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం లో వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రావణమాసం నందు స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ గౌడ్ దంపతులతో సింగరా ఆచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించారు. అనంతరం పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోసి ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు దేవాలయ అభివృద్ధి ఆలయ కమిటీ అన్నదానం చేశారు .ఈ కళ్యాణ కార్యక్రమంలో గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధికి పాటుపడే వ్యక్తికి ఓటు వేయండి

## ఏక్తా యాంటీ కరప్షన్ తెలంగాణ స్టేట్ మైనారిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇమాముద్దీన్



గద్వాల,ఏప్రిల్5(నమస్తే ఉదయం) రానున్న లోక్ సభ,పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధి చేసే వ్యక్తికి ఓటు వేయాలని ఏక్తా యాంటీ కరప్షన్ తెలంగాణ స్టేట్ మైనారిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇమాముద్దీన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతొందన్నారు. అలాంటి అవినీతిని అరికట్టేందుకు ఇంకా యాంటీ కరప్షన్ పోరాటం చేస్తుందని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం ఉంటుందని కోరారు. అన్ని ప్రాంతాల్లో ఇంకా యాంటీ కరప్షన్ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. దేశంలోని ఏ ప్రాంతమైన.. ఏ వ్యక్తి అయినా... ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని అన్నారు. కార్మికుల మధ్య అధికారులు ఉన్నారు. దేశంలో ఏ అభ్యర్థి అయినా కులం, మతం గురించి మాట్లాడితే ఓటేయబోమని, చీఫ్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం, అతనిపై చర్యలు తీసుకుంటామని, ఏక్తా యాంటీ కరప్షన్ అందరికీ విజ్ఞప్తి చేసింది. రానున్న ఎన్నికల్లో దేశ ప్రజలు వీలైనంత ఎక్కువగా ఓటు వేయాలని కోరారీ.. మీ ఓటు హక్కును మీరు నిర్భయంగా పొందాలని కోరారు. ఓటు మన దేశానికి బలం, ఓటు ద్వారానే మన దేశంలో ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## జగ్జీవన్ రామ్, మీరా కుమార్‌లను ఆదర్శంగా తీసుకోవాలి

## కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) దేశ ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయ మని కూకట్పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి శేరి సతీష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగాలని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ లోక్ సభ స్పీకర్ గా ఉన్న సమయం లోనే తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. ఉద్యమం 60 ఏళ్ల కొట్లాట చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కుమార్తె మీరా కుమారి చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్, మీరా కుమారి లాంటి ఆదర్శ నేతలను ఇప్పటికైనా నాయకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి మాజీ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఈ సంజీవరావు సీనియర్ నాయకులు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రఘు, సంతోష్, హౌసీ టౌచర్, నల్లికాంత్, శ్రీధర్, మోయిస్, సీనియర్ నాయకురాలు పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, ప్రసన్న కుమార్, , తదితరులు పాల్గొన్నారు.






# అణగారిన వర్గాల యుద్ధ నౌక బాబు జగ్జీవన్ రామ్

## ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య

కొత్తకోట, ఏప్రిల్5(ప్రభాత ఉదయం) అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, గొప్ప నేత బాబు జగజీవన్ రామ్ అని ఆయనను స్మరించుకోవడం భాగ్యంగా భావిస్తున్నట్టు పెద్దమందడి మండలంలోని మొజర్ల లోని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. శుక్రవారం ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 30 సంవత్సరాల పాటు ఏకబిగిన మంత్రిగా పనిచేస్తూ దేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తూనే, దేశ ఆహార భద్రతలో కీలకమైన హరిత విప్లవానికి బీజం పోసింది జగజీవన్ రామ్ హయాంలోనే అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ ఆఫీసర్ బొంత రాజశేఖర్, ఓఎస్ఏ డాక్టర్ షహనాజ్, డాక్టర్ విద్య , ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

**ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాలను, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**

గద్వాల ,ఏప్రిల్5(ప్రభాత ఉదయం) వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, అధికారులందరూ గ్రామాలలో తిరుగుతూ త్రాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. తిమ్మాపూర్ గ్రామ పంచాయితీ ఎల్లో జోన్ లో ఉందని, గ్రామీణ నీటి సరఫరా వంద శాతం జరగాలన్నారు. చేతి పంపు మరమత్తులను ఈ నెల 7వ తేది వరకు పూర్తి చేయాలని, సింగిల్ ఫేస్ మోటార్స్ వంద శాతం పని చేయాలన్నారు. అత్యవసర సమయంలో వ్యవసాయ బోర్ లను లీజుకు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని, క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు . అందుకు అవసరమైన గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. గ్రామపంచాయితిలో మల్టీపర్పస్ వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయితి కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్, గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.